2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు 2023

సమస్యల పరిష్కారానికే 'గడప గడపకు'


లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

వెలిగండ్ల: సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. వెలిగండ్ల ఎస్సీకాలనీలో శనివారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సింగిల్‌విండో చైర్మన్ పొల్లా సుబ్రమణ్యం, సర్పంచ్ టి.సురేష్ బాబు, సింగిల్‌విండో డైరెక్టర్ టి.నాని, వైఎస్సార్ సీపీ నాయకుడు ఆకుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలోస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాలనీలోని 80 ఇళ్లు తిరిగి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాల గురించి వివరించారు. ఎంపీపీ రామన మహాలక్ష్మి, ఎంపీడీఓ టి.సుకుమార్, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీలు వై నాగూర్‌యాదవ్, ప్రముఖ డాక్టర్ పెరుగు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ.6,46,221

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం శనివారం రూ.6,46,221 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. కుంకుమార్చన రూ.17,880, తలనీలాలు రూ.24,500, ప్రత్యేక దర్శనం రూ.1,30,900, లడ్డుప్రసాదాలు రూ.1,44,030, అన్నదానం రూ.2,49,145, రూమ్‌అద్దెలు రూ.16,540 వచ్చాయన్నారు.



సైనికుల్లా పనిచేయండి

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


పామూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా

పామూరు: రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. స్థానిక అనిల్‌గార్డెన్స్‌లో శనివారం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి అధ్యక్షతన సచివాలయ కన్వీనర్లు, వలంటీర్ల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పార్టీ, కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అందిస్తున్నారన్నారు.

టీడీపీ తప్పిదం వల్లే కందుకూరు ఘటన

కందుకూరులో ప్రతిపక్షనేత చంద్రబాబు పర్యటనలో 8 మంది మృత్యువాత పడటం టీడీపీ నాయకుల తప్పిదమేనని ఎమ్మెల్యే బుర్రా అన్నారు. 60 అడుగుల వెడల్పురోడ్డులో ఇరువైపుల 20 అడుగులవరకు రోడ్డును ఆక్రమించి ఫెక్సీలుకట్టి అక్కడ సభపెట్టి వాహనం ఒక్కసారిగా రావడంతోనే తొక్కిసలాట జరిగి అమాయకులు బలయ్యారన్నారు. చంద్రబాబుకు ప్రచార ఆర్భాటం నాడు పుష్కరాల్లో భక్తులను నేడు ఇలా కందుకూరులో బలితీసుకుందన్నారు.

ఉద్యోగ కల్పనే ధ్యేయంగా పనిచేస్తా – పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డి

తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థిగా పోటీచేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు .కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైస్ ఎంపీపీ రషీద్, యేసురత్నం, కోఆప్షన్ నాయబ, యాదాల సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం: సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక కల్యాణ మండపంలో శనివారం సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్ల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధిని ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు కోసం రెండు లక్షల కోట్లు పైచిలుకు ఖర్చు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు పెరుగు సుబ్బరామయ్య, నారాయణ స్వామి, వీరభద్ర వీరాంజనేయ స్వామి ఆలయాల ట్రస్టుబోర్డు చైర్మన్లు దుగ్గిరెడ్డి జయరెడ్డి, మూరం మొరార్జి తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వలంటీర్ల, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ ప్రతి సచివాలయాని ముగ్గురు చొప్పున కన్వీనర్లను, ఒక వలంటర్‌కి ఇద్దరు చొప్పున గ్రామ సారథులను నియమిస్తున్నారన్నారు. ఎంపీపీ రామన మహాలక్ష్మీ, ఎంపీడీఓ టి.సుకుమార్, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి,వై వైస్ ఎంపీపీలు వై భారతి యాదవ్, టి మేరీ పుష్ప, ఆరె కటిక రాష్ట్ర చైర్మెన్ దాదా లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు


సైన్స్ ఫెయిర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

సీఎస్‌పురం: విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారని టీటీడీ పాలకమండలి సభ్యుడు, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. నాడు-నేడుతో పాఠశాలలను ఆధునీకరించడంతో పాటు, ఇంగ్లిషు విద్యను ప్రవేశ పెట్టి ప్రైవేట్‌కు దీటుగా నాణ్యమైన విద్యా బోధన చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, సింగిల్ విండో అధ్యక్షుడు పెరుగు సుబ్బరామయ్య, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, నారాయణ స్వామి, వీరభద్ర వీరాంజనేయ స్వామి ఆలయాల ట్రస్టుబోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, మూరం మొరార్జి, వైఎస్సార్ సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, ఇతర నేతలు తదితరులు పాల్గొన్నారు.

పామూరు: మండలంలోని వగ్గంపల్లె, చిలంకూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల్లో ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్యలు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కోఆప్షన్ నాయబ్‌రసూల్, కే.రామిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర నేతలు పాల్గొన్నారు.

గుడ్లూరు: మండలంలోని బసిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 తరగతి విద్యార్థులకు సర్పంచ్ డేవిడ్, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ మల్లిఖార్జునరెడ్డి ట్యాబ్‌లు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు సలీంబాష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం: స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన ఆహుతులను అలరించింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల స్థాయిలో ఈ ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి పి.శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి ప్రదర్శనను తిలకించి ఆనందం వ్యక్తం జేశారు. ఉత్తమ ప్రదర్శనకు బహుమతులు అందజేశారు. ఎంఈఓ జె.ప్రసాదరావు, అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పొన్నలూరు: మండలంలోని చౌటపాలెంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.









వివాదాలు తొలగించేందుకు రీ సర్వే


పాస్‌పుస్తకాలు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే

పామూరు: భూ వివాదాలు తొలగించేందుకే ప్రభుత్వం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం కింద భూముల సమగ్ర రీసర్వే చేపట్టిందని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. స్థానిక అనిల్‌గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో మండలంలో పుట్టంనాయుని పల్లె గ్రామానికి చెందిన 81 మంది పొలాల యజమానులకు ఎమ్మెల్యే బుర్రా తహసీల్దార్‌తో కలిసి పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం భూముల రీసర్వే కార్యక్రమాన్ని సాహసోపేతంగా చేపట్టిందని, దీనిద్వారా ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు.

సీఐ నూతన సంవత్సర శుభాకాంక్షలు

సింగరాయకొండ: స్థానిక సర్కిల్ పరిధిలోని సింగరాయకొండ, టంగుటూరు, జరుగుమల్లి మండలాల ప్రజలు, సిబ్బందికి సీఐ దాచేపల్లి రంగనాథ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

సీఎస్‌పురం: క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, నారాయణస్వామి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి అన్నారు. ఉప్పలపాడులో యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. సీఎస్‌పురం జట్టు ప్రథమ స్థానం, ఉప్పలపాడు దేవా జట్టు ద్వితీయస్థానం, ఉప్పలపాడు హోం జట్టు తృతీయ స్థానం సాధించాయి. సర్పంచ్ యంబడి ప్రవీణ్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు సన్నపురెడ్డి ప్రకాష్‌రెడ్డి, బొర్రాజు రవణయ్య తదితరులు పాల్గొన్నారు.





2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు 2023

నూతన సంవత్సర శుభాకాంక్షలు

సింగరాయకొండ: కొండపి నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు పాడి పంటలు, సిరి సంపదలు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న నవరత్నాల పథకాలతో సుఖంగా జీవించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

















వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అశోక్‌బాబు



కన్వీనర్లు, నాయకులతో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

పొన్నలూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పనిచేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండో సారి సీఎంను చేయాలని కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు పిలుపునిచ్చారు. మండలంలోని చౌటపాలెంలో శనివారం ప్రతిపాదిత సచివాలయ గ్రామ కన్వీనర్లు, వలంటీర్లు, పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులతో ఆయన సమావేశమయ్యారు. అశోక్‌బాబు మాట్లాడుతూ ప్రతిపాదిత సచివాలయ గ్రామ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి పక్కాగా పనిచేయాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, గ్రామ కన్వీనర్లు, వలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.











జగనన్న పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి



బుక్‌లెట్ అందజేస్తున్న వరికూటి అశోక్‌బాబు

పొన్నలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందుతోందని కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మండలంలోని చౌటపాలెంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి మూడున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వివరించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చౌటపాలెంలో అశోక్‌బాబు 60 వేల గడపలు పూర్తి చేసుకున్నారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ అనుమోలు ప్రసాద్, ఎంపీటీసీ కాట్రగడ్డ నరసింగరావు, ఉన్నం వెంకట్రావు, చెన్నారెడ్డి సీతయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి పేరుతో చందాలు వసూలు



మాట్లాడుతున్న ఆనం

టంగుటూరు: కారుమంచి మా ఊరి అభివృద్ధి కమిటీ చైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి గ్రామాభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు చందాలు వసూలు చేస్తున్నాడని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించడం ఆయనకు తగదని సర్పంచ్‌ల సంఘ మాజీ అధ్యక్షుడు ఆనం సత్యనారాయణరెడ్డి అన్నారు. కారుమంచిలో శనివారం ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో సత్యనారాయణరెడ్డి మాట్లాడారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రభుత్వంలో పదవులు అనుభవించి రూ.లక్షలు జీతాలు తీసుకొని తన స్వార్థం కోసం ప్రభుత్వాన్ని, జగన్నను విమర్శిస్తున్నాడని మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చే మద్య విమోచన ప్రచార కమిటీ డబ్బు రూ.75 లక్షలు దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. కారుమంచి చెరువు అభివృద్ధి కోసం అందరి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నాడని, అసలు గ్రామాభివృద్ధి కమిటీ ఎవరో కూడా ఇప్పటికీ గ్రామస్తులకు తెలియదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని, బాలినేని శ్రీనివాసరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని ఆనం హెచ్చరించారు. డబ్బులు దండుకునేందుకు జనవరి 12న కారుమంచి ప్రభుత్వ పాఠశాలలో లక్ష్మణరెడ్డి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నాడని, అదే రోజు ప్రజలకు బహిరంగ క్షమాపణ తెలపాలన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, వాకా బాలకృష్ణారెడ్డి, ఉప్పలపాటి సత్యనారాయణరాజు, మన్నం వెంకయ్య, దాసరి సుబ్బారావు, జక్కా రాజేశ్వరరావు పాల్గొన్నారు.










రాష్ట్ర స్థాయికి కందుకూరు విద్యార్థులు

కందుకూరు రూరల్: ఉమ్మడి ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాల, బాలికల ఎంపికలు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగాయి. ఎంపికల్లో కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన క్రీడాకారులు అండర్–17 విభాగంలో ఎంపీ.తేజ, అండర్–14 విభాగంలో జె.వినీల్‌లు ఎంపికైనట్లు పీడీ పి.శ్రీనివాసరావు తెలిపారు.













2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు 2023

కొత్త ఏడాది మరింత ముందడుగు వేద్దాం



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా, చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: కొత్త ఏడాది మనంతా నియోజకవర్గ అభివృద్ధిలో మరింత ముందడుగు వేద్దామని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం న్యూ ఇయర్ కేక్ ను కట్ చేశారు. సీఎం వైఎస్ మోహన్‌రెడ్డి ఆశీస్సులతో నియోజకర్గంలో అభివృద్ధి మరింత వేగవంతం చేస్తానన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్, మాణిక్యరావు, కౌన్సిలర్లు సన్మానించారు. కౌన్సిలర్లు, ఇతర నేతలు పాల్గొన్నారు.

బ్రిడ్జి నుంచి కిందపడిన టిప్పర్

- డ్రైవర్‌కు స్వల్ప గాయాలు

టంగుటూరు: డ్రైవర్ నిద్రమత్తు కారణంగా టిప్పర్ బ్రిడ్జి నుంచి కింద పడింది. ప్రమాదంలో డ్రైవర్ హుస్సేన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన టంగుటూరు బ్రిడ్జిపై శుక్రువారం అర్ధ రాత్రి జరిగింది. జాతీయ రహదారి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చీమకుర్తి నుంచి టిప్పర్ రామాయపట్నం పోర్టుకు బయల్దేరింది మార్గంమధ్యలో లారీ డ్రైవర్ నిద్రమత్తు కారణంగా బ్రిడ్జిపై నుంచి పడింది. ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

సీతారాంపురం విద్యార్థుల ఎంపిక

హనుమంతునిపాడు: సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే బాల్ బ్యాట్ మెంటన్, త్రోబాల్ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ. షేక్ జిలానీ బాష తెలిపారు. గత నెల 23న దొనకొండలో జరిగిన జోనల్ పోటీలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులను జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేశారు. బాల్ బ్యాట్ మెంటన్ అండర్ 17కు కల్లు పూజ, డి.మౌనిక, అండర్ 14 బాలికల విభాగం త్రోబాల్ పోటీలకు జె.లాస్య, జె .లక్ష్మీదేవి, పి. కావ్య, స్రవంతి, బాలుర విభాగంలో డి. వరుణు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

వాలీబాల్ జిల్లా జట్ల ఎంపిక

సింగరాయకొండ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14, 17 వాలీబాల్ బాలబాలికల జిల్లా జట్లను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఎంపిక చేశారు. ప్రముఖ వైద్యుడు బి.హరిబాబు ముఖ్యఅతిథిగా వ్యవహరించిన ఈ ఎంపికలకు జిల్లా నలుమూలల నుంచి 50 పాఠశాలలకు చెందిన 400 మంది వాలీబాల్ క్రీడాకారులు హాజరయ్యారు. ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు కరేడు, నేరుడుపల్లిలో కోచింగ్ క్యాంపు నిర్వహిస్తారు. ఈ కోచింగ్ క్యాంపు ద్వారా తుది జట్టును ఎంపిక చేసి 20వ తేదీ కర్నూలులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సుబ్బారావు తెలిపారు. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.చిరంజీవి రెడ్డి, కార్యదర్శి వై.శీనయ్య, పీడీ మాల్యాద్రి, అబ్దుల్ జంషీర్ పాల్గొన్నారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

కందుకూరు అర్బన్: నియోజక వర్గ ప్రజలకు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో జీవించాలని ఆకాంక్షించారు.